# WA Notify గోప్యతా విధానం

ఈ గోప్యతా విధానం కోవిడ్-19 WA Exposure Notifications (WA ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్స్) యాప్‌కు మాత్రమే వర్తిస్తుంది. ఇది వాషింగ్టన్ రాష్ట్ర అధికారిక ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్ సాంకేతికత, ఇది వాషింగ్టన్ రాష్ట్ర Department of Health (ఆరోగ్య శాఖ) పర్యవేక్షణలో, ఆమోదంతో ఏర్పాటు అయింది.

## మేము ఏ సమాచారాన్ని సేకరించి, ఉపయోగించుకుంటాము?

Googleతోను, Apple వారి ఇంటెంట్‌తోను జత కలవడానికి వీలుగా WA Notify (WA నోటిఫై) అని పిలిచే WA Exposure Notifications ను వినియోగదారు గోప్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేదిగా రూపొందించారు. WA Notify మిమ్మల్ని గుర్తించగలిగిన డేటా ఏది లేని డేటా అంశాలను సేకరిస్తుంది:

**గుర్తుతెలియని సంకేతాలు**

- గుర్తుతెలియని సంకేతాలు WA Notify వినియోగదారులు ఒకరికొకరు దగ్గరగా ఉన్నప్పుడు Bluetooth ద్వారా వారి స్మార్ట్‌ఫోన్‌ల మధ్య షేర్ అవుతాయి.
- గుర్తుతెలియని సంకేతాలు WA Notify ద్వారాగాక, మీ స్మార్ట్‌ఫోన్ ద్వారానే ఉత్పన్నమై, అందులోనే నిల్వ చేసి ఉంటాయి.
- WA Notify ని అనుమతించడానికి, మీ కోవిడ్-19కు ఎక్స్‌పోజర్‌లకు అవకాశం ఉన్న వారిని తనిఖీ చేయడానికి మాత్రమే వాడటం జరుగుతుంది.
- గుర్తుతెలియని సంకేతాలను గరిష్టంగా 14 రోజుల పాటు నిల్వ చేస్తారు.

**ధృవీకరణ లింక్**

- మీకు కోవిడ్-19 పాజిటివ్ అని పరీక్షలో తేలితే ప్రజారోగ్య శాఖవారు మిమ్మల్ని కలుసుకుని, మీరు WA Notify ని వాడుతున్నారా అని అడుగుతారు. మీరు పాజిటివ్ అయివుంటే, వారు మీకు WA Notify లో నమోదు చేయడానికి ఒక ధృవీకరణ లింక్‌ను ఇస్తారు.
- మీ ధృవీకరణ లింక్‌ను క్లిక్ చేయడం ద్వారా మీరు మీ గుర్తుతెలియని సంకేతాలను మీకు సమీపంలో ఉన్న ఇతర WA Notify వినియోగదారులతో అజ్ఞాతంగా షేర్ చేయడానికి అనుమతిని ఇస్తారు.
- ఇతర WA Notify వినియోగదారులతో షేర్ చేయడం కోసం ధృవీకరణ లింక్‌ను క్లిక్ చేయాలో లేక వద్దో మీరే నిర్ణయించుకోవాలి.

**ఉపయోగపు లాగ్‌లు**

- దాదాపుగా ఏ యాప్‌లేదా ఇంటర్నెట్ సేవ అయినా చేసే విధంగానే, WA Notify కూడా మీరు ఆ సేవను ఉపయోగించినప్పుడు ఆటోమేటిక్‌గా లాగ్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఈ లాగ్‌లలో మీ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన కొంత సమాచారం ఉంటుంది. మేము ఈ సమాచారాన్ని WA Notify కి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగిస్తాము.
- ఈ లాగ్‌లలో గుర్తు తెలియని సంకేతాలు లేదా ధృవీకణ లింక్‌లు ఉండవు, మీతో లేదా మీ స్మార్ట్ ఫోన్‌తో తిరిగి ముడిపెట్టడం కోసం ఈ రెండు రకాల సంకేతాలలో వేటినీ ఉపయోగించడం జరగదు.
- ఈ లాగ్‌లు ఉత్పన్నమైన 14 రోజుల తరువాత వాటికవే తొలగిపోతాయి.

**డేటా విశ్లేషణ**

- మీరు అదనపు విశ్లేషణను అనుమతించాలని ఎంచుకుంటే, యాప్‌ను మెరుగుపరచడానికి తోడ్పడటం కోసం పరిమిత మొత్తం డేటాను ప్రజారోగ్య శాఖతో షేర్ చేసుకోవడం జరుగుతుంది.
- ఈ డేటాలో ఈ యాప్‌ను ఎలా ఉపయోగించడం జరిగిందనే దానికి సంబంధించిన గణాంకాలు ఉంటాయి. మిమ్మల్ని గుర్తించడానికి ఉపయోగపడగల సమాచారం ఏదీ ఇందులో ఉండదు.
- యాప్‌లోని ఎనలిటిక్స్ షేరింగ్‌ను నిలిపి వేయడం ద్వారా మీరు ఈ డేటాను షేర్ చేయకూడదని ఎంచుకోవచ్చు.
- డిజైన్ రీత్యానే, WA Notify మీ స్మార్ట్‌ఫోన్ నుండి లొకేషన్ డేటాను సేకరించదు, గుర్తుతెలియని సంకేతాలు లేదా ధృవీకరణ సంఖ్యలతో మిమ్మల్ని లేదా మీ స్మార్ట్‌ఫోన్‌ను ముడిపెట్టే సమాచారాన్నిదేనినీ సేకరించదు లేదా షేర్ చేయదు.

## మేము మీ సమాచారాన్ని ఎప్పుడు షేర్ చేస్తాము?

మీరు ధృవీకరణ లింక్‌ను నమోదు చేయాలని ఎంచుకోనిదే, మా అంతట మేముగా ఎలాంటి సమాచారాన్నిసేకరించము లేదా మరెవరితోనూ షేర్ చేసుకోము. మీరు అలా చేస్తే, WA Notify మీ గుర్తుతెలియని సంకేతాలను మీ స్మార్ట్‌ఫోన్‌కు దగ్గరలో ఉన్న ఇతర స్మార్ట్‌ఫోన్‌లతో షేర్ చేసుకుంటుంది. ఈ ధృవీకరణ లింక్‌ను మీ స్మార్ట్‌ఫోన్‌కు అనుమతిలేని వారు ఎవరితోనూ తిరిగి ముడిపెట్టే వీలు లేదు.

## మేము మీ సమాచారాన్ని ఎలా పరిరక్షిస్తాము?

WA Notify Google, Applelఆ Exposure Notification Framework (ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్) ను ఉపయోగించి మీ గుర్తుతెలియని సంకేతాలను పరిరక్షిస్తాయి. వాటిని నిక్షిప్తం చేసి, బదిలీ చేయడానికి సంబంధించిన అత్యంత నిర్దిష్ట ఆవశ్యకతలు వాటిలో ఉంటాయి. WA Notify మీ గుర్తుతెలియని సంకేతాలను నిల్వ చేయదు లేదా ఉత్పత్తి చేయదు – ఆ పని మీ స్మార్ట్‌ఫోన్ చేస్తుంది.

## మీ సమాచారంపై హక్కులు మీవే

మీ స్మార్ట్‌ఫోన్ లేనిదే లాగ్‌లను ఉపయోగించుకుని ఒక ధృవీకరణ లింక్‌ను లేదా యాప్‌ను ముడిపెట్టే మార్గమేదీ మాకు లేదు కాబట్టి, మీరు అడిగితే ఈ సమాచారాన్ని మీకు అందించగలిగే లేదా తొలగించగలిగే మార్గమేదీ మాకు లేదు. WA Notify ఉపయోగాన్నినియంత్రించే వారు మీరే. ఎక్స్‌పోజర్ నోటిఫికేషన్‌లను నిలిపివేయడానికి లేదా మీ స్మార్ట్‌ఫోన్‌లో నిల్వ చేసిన ఎక్స్ పోజర్ లాగ్‌లను ఎప్పుడైనా తొలగించడానికి మీ స్మార్ట్‌ఫోన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. అదనంగా, WA Notify ని మీరు ఎప్పుడైనా అన్‌ఇన్‌స్టాల్ చేయవచ్చు. మీరు అలా చేస్తే, నిల్వ చేసిన గుర్తుతెలియని సంకేతాలన్నీ తొలగిపోతాయి.